# బాపట్ల నియోజకవర్గంలో 3 చోట్ల చెక్ పోస్ట్ ఏర్పాటు చేస్తున్నామని

## బాపట్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఏపూరి భూపతిరావు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 13:**
మండల కేంద్రం కర్లపాలెం కల్యాణ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ సమీపంలో జాతీయ రహదారి పక్కన మార్కెట్ చెక్ పోస్టు స్థలమును పరిశీలించారు. ఈ సందర్భంగా భూపతిరావు మాట్లాడుతూ కర్లపాలెం, బాపట్ల, వెదుళ్లపల్లి లో 3 చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.దీని ద్వారా ప్రభుత్వంకు ఆదాయం వస్తుందని రైతులకు కూడా మెరుగైన సేవలు అందించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుంచాల వెంకట నాగిరెడ్డి, చింతాయపాలెం గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు, నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## మాదకద్రవ్యాల వినియోగం

# మానవ మనుగడకు హానికరం

## మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి మనమందరం కృషి చేద్దాం







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 13**
పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నరసరావుపేట గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలోని కేశానుపల్లి గ్రామంలోని ఎమ్.ఏ.ఎమ్. ఫార్మసీ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ (మత్తు పదార్థాల నుండి విముక్తమైన భారత్) కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె.వి. సంతోష్ విద్యార్థులకు మాదకద్రవ్యాలు మరియు మద్యం వినియోగం వలన కలిగే అనర్థాలను వివరించి, వారితో ప్రతిజ్ఞ చేయించారు. అదనపు ఎస్పీ మాట్లాడుతూ %--% మాదకద్రవ్యాలు, మద్యం వంటి వ్యసనాలు వ్యక్తి ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజనికి, దేశానికి కూడా తీవ్రమైన హానిని కలిగిస్తాయని, ఈ సమస్యను నివారించేందుకు భారత ప్రభుత్వం ఆగస్టు 15, 2020న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఐదేళ్లుగా కొనసాగిస్తున్నదని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి, యువతలో వ్యసనాలపై అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థుల ప్రవర్తన, నడవడిక, చదువు వంటి అంశాలపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుతం యువతలో 15 నుండి 30 సంవత్సరాల వయస్సు గల వారు ఎక్కువగా మాదకద్రవ్యాలు, మద్యం వంటి వ్యసనాలకు బానిసలు వుతున్నారని అన్నారు. మానసిక నియంత్రణ కోల్పోయి నేరప్రవృత్తి వైపు మళ్లి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. అందువల్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు యువతను సరైన మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా వలన చట్టపరమైన శిక్షలు ఎదురవుతాయని విద్యార్థులకు వివరించారు. రాష్ట్రంలో ఈగిల్ విభాగం మరియు స్థానిక పోలీసులు మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను అరికడుతున్నారని చెప్పారు. యువత క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలలో ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. తమ పరిసరాల్లో ఎవరైనా గంజాయి లేదా మాదకద్రవ్యాలను వినియోగించినా, విక్రయించినా సమీప పోలీసు స్టేషన్‌కి లేదా 1972 ఉచిత కాల్ నంబరుకు సమాచారం అందించాలని సూచించారు. అదనంగా మహిళల భద్రత, రహదారి భద్రతా నియమాలు, సైబర్ నేరాల నివారణ గురించి కూడా వివరించారు. విద్యార్థులందరితో మత్తు పదార్థాల వ్యసన నిర్మూలన"పై ప్రతిజ్ఞ చేయించి, ప్రతివారు ఈ-ప్రతిజ్ఞలోనూ పాల్గొనాలని ప్రోత్సహించారు. కార్యక్రమం అనంతరం కళాశాల ఆవరణలో పోలీసు అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఎం. వెంకటరమణ, ఎస్‌బి-2 సీఐ పి. శరత్ బాబు, ఈగిల్ విభాగం ఎస్సై జె. శ్యామ్యూల్ రాజీవ్ కుమార్, నరసరావుపేట గ్రామీణ ఎస్సైలు కిషోర్, ఫాతిమా, ఎమ్.ఏ.ఎమ్. కాలేజీ చైర్మన్ లావు రామశేషగిరిరావు, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ఎస్. రామారావు, న్యాయ కళాశాల ప్రిన్సిపల్ బ్రహ్మం చౌదరి, సుమారు 600 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 20 వ రోజు కామాక్షి అమ్మ వారి శ్రావణ మాస పూజలు



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 13:**
మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో శ్రావణమాసం పర్వదినాలలో భాగంగా 20వ రోజు బుధవారం వుట్ల పూజ్య నరసింహారావు- మాధవి దంపతు ల గృహములో శుక్ర వారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన పారాయణ మరియు సత్సంగము జరిగినది. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ భక్తి మార్గాలు నవవిధ రకాలని తెలిపారు. ఒకటి శ్రవణం,కీర్తన, స్మరణం,పాద సేవ, దాస్యము,వందనము, ఆత్మ నివేదన,అర్చన, స్నేహం ఏ విధంగా కొలిచిన దైవాన్ని చేరవచ్చునని పేర్కొన్నారు. ఒక్కొక్కరిలో ఒక్కొక్కటి ఎందుకు ఆసక్తి కలుగుతుంది అలా భగవంతుడిని చేరే మార్గాలు అనేక రకాలుగా మహనీయులు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప, పెనుగొండ నాగరాజు, ఎండూరు సూర్యప్రభ, దర్శి శశికళ, టి సుజాత,పావని, పద్మావతి,కాగిత నిర్మల,ఇందిరా, విజయలక్ష్మి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఏటీఎంకు కుక్క కాపలా



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 13:**
చిలకలూరిపేట : పట్టణంలోని మోడ్రన్ కాంప్లెక్స్‌లోని యాక్సిస్ బ్యాంక్ ఏటీఎం వద్ద ఒక విచిత్రమైన సంఘటన చోటు చేసుకుంది. సాధారణంగా ఏటీఎంలకు సెక్యూరిటీ గార్డులు ఉంటారు. కానీ, ఇక్కడ మాత్రం ఒక కుక్క సెక్యూరిటీ గార్డుగా వ్యవహరించడం ఏటీఎం లోపల ఉన్న ఈ కుక్క, అందులోకి వెళ్లడానికి భయపడి ప్రజలు పక్క ఏటీఎంల వద్దకు వెళ్లారు. ఈ దృశ్యం చూసి అక్కడికి వచ్చిన వారంతా విస్తుపోయారు. కొందరు భయంతో వెనక్కి వెళ్ళిపోగా, మరికొందరు ఈ విచిత్రమైన ఘటనను తమ ఫోన్లలో చిత్రీకరించారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తానని పవన్ హామీ ఇచ్చి నేటికీ 666 రోజులు. డాక్టర్ .కొండిశెట్టి సురేష్ బాబు.



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.13.**
జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి నేటి కి 666 రోజులు గడిచిన ప్పటికీ గ్రామీణ వైద్యుల సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదు కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వకపోవడం బాధా కరమ్ గ్రామీణ వైద్యులు కూటమి నాయకుల హామీని నమ్మి ఎన్నికల్లో సహాయ సహకారాలు అందజేయడం జరిగింది గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకు ఆర్ఎంపీ పి.ఎం.పి తదితర సంఘాల సభ్యులకు నాయకులకు సభ్యుల కోసం పనిచేయు సంఘ నాయకులకు సభ్యుడి శ్రేయస్కరం కోసం ఐకమత్యంగా అన్ని సంఘాల నాయకులు గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేయాలని విజయవాడ జాతీయ ఆర్ ఏం పీ పి ఎం పి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు బి ఆర్ ఆంజనేయులు డి వి నాగేశ్వరావు తదితరులు విజయవాడ కార్య లయం నందు ఒక ప్రకటన లో తెలియ చేశారు అంశము 429 జీవో 465 జీవో లను ఆధారంగా ప్రభుత్వం గ్రామీణ వైద్యుల సమస్య లు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటూ ఆత్మీయ సమావేశం ఆర్ఎంపి పి.ఎం.పి సభ్యులు నాయకులు అందరూ కీ ఇదే మా ఆహ్వానం నిస్వార్థంగా సభ్యులకు గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కారం చేయ వలసిందిగా కోరుచున్నాము వాళ్ళు చిన్న మేము పెద్ద అనే తారతమ్యాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా పోరాడిన నాడే గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం అవుతాయి ఐకమత్యం లేక స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు గ్రామీణ వైద్యుల సమస్యలు శాశ్వత పరిష్కారం కాలేదు ఉత్తమ నాయకులు సభ్యుల కొరకు పనిచేయు సంఘాలు పెడరేషన్ నాయకులు గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకు ఐకమత్యంగా కలిసి పని చెయ్యవలెను అని ఒక ప్రకటన లో తెలియ చేశారు జాతీయ ఆర్ఎంపి పి ఎం పి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు విజయవాడ 9885395466.

## పేదల జీవితాలకు సంజీవని..

# ముఖ్యమంత్రి సహాయ నిధి

*అనారోగ్య సమస్యలతో పేదల జీవితాలు ముగిసిపోకూడదన్న సదుద్దేశంతోనే*

*ముఖ్యమంత్రి సీఎం.ఆర్.ఎఫ్ సాయం అందిస్తున్నారు : ప్రత్తిపాటి.*

*జగన్ చిరుసాయం నిలిపేసి పేదల జీవితాల్లో చీకట్లు నింపాడు : ప్రత్తిపాటి*

*లబ్ధిదారులకు రూ.28.13లక్షల విలువైన చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీచేసిన ప్రత్తిపాటి.*





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 13:**
అనారోగ్య సమస్యలతో పేదల జీవితాలు అర్ధాంతరంగా ముగిసిపోకూడదన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే సంజీవని వంటి సీ.ఎమ్.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) పంపిణీని పునరుద్ధరించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం ఆయన తన నివాసంలో పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందించారు. మొత్తం 31 మంది లబ్ధిదారులకు.. వారి కుటుంబసభ్యులకు రూ.28,13,197ల విలువైన చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీ చేసిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.

**జగన్ కఠిన హృదయంతో పేదల జీవితాల్లో చీకట్లు నింపాడు**

చిరు సాయమైనా పెద్ద లబ్ధి కలిగిస్తుందనే మాట సీఎం.ఆర్.ఎఫ్ పంపిణీతో రుజువైందన్న ప్రత్తిపాటి.. ఎంతటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారైనా తమ వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వ సాయం పొందవచ్చన్నారు. పేదలు తమ వ్యాధులకు సంబంధించిన వివరాలతో దరఖాస్తు చేసిన వెంటనే ప్రభుత్వం వేగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ చేస్తోందని ప్రత్తిపాటిచెప్పారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ చిరు సాయాన్ని కూడా నిలిపివేసి, లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో తీరని శోకం నింపాడని ప్రత్తిపాటి తెలిపారు. మానవత్వం ఉన్న ఎవరైనా పేదల్ని ఆదుకోవడానికి ముందుకు వస్తారని, అలాంటిది గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కఠినంగా వ్యవహరించి పేదల జీవితాల్లో చీకట్లు నింపాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు,మండల నాయకలు ఉన్నారు.



# భారీ వర్షాలవల్ల పల్నాడు జిల్లా కలెక్టర్ హెచ్చరిక



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 13**
పల్నాడు జిల్లాలో భారీ వర్షాలపట్ల జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండండి అని బుధవారం నాడు పి. అరుణ్ బాబు పిలిపారు. జిల్లా స్థాయిల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసాం అన్నారు. నోడల్ అధికారులు 3 రోజులూ మండలాల్లో ఉండాలి అని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించిన కలెక్టర్ పి అరుణ్ బాబు. జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్స్ చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్స్ నెం. 08647252999.

## పెరుగుతున్న వరద ఉధృతి పరిశీలిస్తున్న తహసిల్దార్ శ్రీనివాసరావు



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 13:**

ప్రకాశం బ్యారేజీ నుండి నీటి మట్టం రేపటిలోగా పెరగనున్నదని తహసీల్దారు యం శ్రీనివాసరావు అన్నారు బుధవారం ఆయన రెవెన్యూ సిబ్బందితో కలిసి కృష్ణానది పరివాహక లంక గ్రామాలైన పెదలంక,పెసర్లంక, చింతమోటు గ్రామాలలో పర్యటించి పరిస్థితినే సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.స్థానిక రెవెన్యూ సిబ్బందిని తక్షణ సహాయక చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలను గుర్తించవలసిందిగా ఆదేశించారు.గ్రామ సచివాలయ అధికారులకు ఉద్యోగ విధులలో అలసత్వం పనికిరాదని,రానున్న రెండు మూడు రోజులలో వరద ఉధృతి పెరగనున్న కారణంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని,విద్యుత్ శాఖ వారితోను మండల స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని తెలిపారు.వారి వెంట డిప్యూటీ తహసిల్దారు శాంతలక్ష్మి,ఇంచార్జ్ ఆర్.ఐ పి. శివరామకృష్ణ,ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద బాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 13**

నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం నరసరావుపేట శాసనసభ్యులు డా చదలవాడ అరవింద బాబు నియోజకవర్గం వ్యాప్తంగా సీఎం సహాయ నిధి ద్వారా 24 మంది లబ్ధిదారులకు రూ. 15,69,628/- రూపాయల చెక్కులను ఎమ్మెల్యే డా చదలవాడ అరవింద బాబు అందజేశారు చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన చెక్కులను తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే డా చదలవాడ అరవింద బాబుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య మరియు టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు పాల్గొన్నారు.

## కారంపూడి తాహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 13**

కారంపూడి మండలంలో గత రెండు రోజులు నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజల అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ సూచించారు. తహసిల్దార్ కార్యాలయాలల్లో బుధవారం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఎటువంటి ఇబ్బందులు వచ్చిన వెంటనే సమాచారం అందజేయాలని తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ కోరారు. అలాగే లోతట్టు ప్రాంతల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా కానీ పూరి గుడిసెలు, మట్టి మిద్దె ఇల్లులో ఉండేవారు ఎవరైనా ఉంటే జాగ్రత్తగా ఉండాలని చూపించారు. ఎవరికైనా ఇబ్బంది వస్తే.. వారికోసం తాహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక రూములు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ప్రజలకు ఎవరికైనా ఇబ్బంది వస్తే వెంటనే 7032213606 ఈ టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని తాహసిల్దార్ వెంకటేశ్వర్ల నాయక్ పేర్కొన్నారు.



# షేక్ నసీమా కు 8000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్న ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మరియు కమిటీ ప్రతినిధులు

**విజయవాడ రూరల్, పెన్ పవర్, ఆగస్ట్ 13**

ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ ప్రతినిధుల సహకారంతో 44 నెల సేవా కార్యక్రమంలో భాగంగా గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బిల్డర్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక మెయిన్ రోడ్ లో గల ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా గారి చేతుల మీదుగా స్టూడెంట్ తల్లి గారైన షేక్ నసీమా కు కాలేజీ ఫీజు నిమిత్తం 8000 అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ ఒక్కొక్క నెల ఒక్కొక్క నియోజకవర్గంలో సేవా కార్యక్రమంలో భాగంగా ఈనెల గన్నవరం నియోజకవర్గం నున్న ప్రాంతానికి సంబంధించిన సోదరీమణి షేక్ నసీమా కుమార్తె కాలేజీ ఫీజులు నిమిత్తం 8000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది కమిటీ ప్రతినిధులు అందరూ చేసేటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అవ్వాలని సేవా భావం కలిగిన వారందరినీ కమిటీలో చేర్పించే విధంగా కృషి చేయాలని మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ వేద ముస్లిం మైనార్టీ వర్గాలకు ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ అండగా ఉండే విధంగా పేద వర్గాల గుండెల్లో మన కమిటీకి మంచి పేరు తెచ్చే విధంగా



అందరూ పనిచేయాలని కోరారు సేవాభావం కలిగిన వారిని ఆయా నియోజకవర్గాల్లో కమిటీని తీసుకుని దానికి ముఖ్య ఉద్దేశం ఏంటంటే ఆయా ప్రాంతాల్లో కమిటీ ఉంటుంది కాబట్టి అక్కడ వేద ముస్లిం వర్గాలు పడుతున్న ఇబ్బందులను మన దృష్టికి తీసుకు వస్తారని తీసుకువచ్చిన తర్వాత మన కమిటీ ప్రతినిధులు దృష్టికి నేను తీసుకువెళ్తానని తీసుకువెళ్లిన అనంతరం వారికి కూడా ఏదో ఒక నెల మన కార్యక్రమంలో భాగంగా సేవ చేసే దానికి మనకు అవకాశం ఉంటుందని అందుకనే కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రతి నియోజకవర్గంలో కూడా మన కమిటీ ఉండే విధంగా అందరూ బాధ్యత తీసుకోవాలని కమిటీ ప్రతినిధులందరికీ పిలుపునిచ్చారు రానున్న రోజుల్లో జరిగేటువంటి కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా అవకాశం మేరకు ముందు గా విజయవాడలో కనీసం 10 డివిజన్లో ఉన్న పోటీ చేస్తే స్థాయికి మనందరం ఎదిగే విధంగా ఉంటే ఆ తర్వాత మరింత మంచి సేవ చేసే దానికి అవకాశం ఉంటుంది అని అన్నారు ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ ప్రతినిధుల సహకారంతో చేస్తున్నటువంటి సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న మన కమిటీ ప్రతినిధులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ , నగర ప్రధాన కార్యదర్శి యం డి. ఇస్మాయిల్ , గన్నవరం నియోజకవర్గ కమిటీ సభ్యులు షేక్ సత్తార్ , మీనాక్షి నగర్ అధ్యక్షులు షేక్ షబాషి,64 డివిజన్ సహాయ కార్యదర్శి మహమ్మద్ జానీ, 61 వ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ, 60వ డివిజన్ ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్లా, తదితర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాలకు

# విద్యార్థులు దూరంగా ఉండాలి

### మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించిన, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటాం -జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు13**



మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించిన, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ ఐపీఎస్ గారి సూచనలతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా పోలీస్ అధికారులు బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించి, వారిచే మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, యువతను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. వాటికి ఆకర్షితులవుతున్న వారిలో ఎక్కువ శాతం మంది యువత, విద్యార్థులే ఉన్నారన్నారు. ఒక్కసారి మాదకద్రవ్యాలు సేవిస్తే ఏమికాదులే అనే ఆలోచన దోరణిలో ఉండి, వాటిని ఆస్వాదించేందుకు మొదలయ్యే మాదకద్రవ్యాల వినియోగం తుదకు వాటికి బానిసలుగా మారే స్థితికి చేర్చుతుందన్నారు. ఒక్కసారి వాటికి బానిసలుగా మారినవారు వాటిని పొందేందుకు దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడి వారి ఉజ్వల భవిష్తత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదకద్రవ్యాల వాడకం వలన మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మాదకద్రవ్యాల విక్రయం, అక్రమరవాణా, వినియోగం చట్టప్రకారం నేరమన్నారు. ఈ చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దేశ భవిషత్తు యువత, విద్యార్థులపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థుల ఉజ్వల భవిషత్తును దృష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించేందుకు "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా బాపట్ల ఈగల్ సెల్ మరియు జిల్లా పోలీస్ అధికారులు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కావున యువత మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని, ఎప్పుడు మంచి వాతావారణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. తల్లి దండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఎవరైన మాదకద్రవ్యాలకు బానిసలై ఉంటే, వారిని ఆ ఉబిలోనుండి బయటకు తీసుకు వచ్చేందుకు పోలీస్ శాఖ సహాయం చేస్తుందని తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నా, వినియోగిస్తున్నా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు కాల్ చేసి తెలియజేయాలన్నారు. సమాచారాన్ని ఇచ్చిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచుతామన్నారు.

# తల్లిదండ్రులు మందలించినందుకు ఇల్లు వదిలి వెళ్లిపోయిన ఇద్దరు మైనర్ బాలికలు

### *24 గంటల లోపు బాలికల అదృశ్యం కేసును ఛేదించిన వేటపాలెం పోలీసులు*

**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 13**




మైనర్ బాలికల అదృశ్యం కేసును వేటపాలెం పోలీసులు విజయవంతంగా ఛేదించారు. చీరాల రూరల్ సీఐ శేషగిరి రావు, వేటపాలెం ఎస్ఐ జనార్ధన్ మైనర్ బాలికలకు కౌన్సిలింగ్ నిర్వహించి, క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాలలోకి వెళితే వేటపాలెం ఇంటర్మీడియట్ చదువుతున్న దేశాయిపేట, వేటపాలెం రైల్వే స్టేషన్ ప్రాంతాలలో నివసిస్తున్న ఇద్దరు మైనర్ బాలికలు చిన్ననాటి స్నేహితులు. వారి తల్లిదండ్రులు బాగా చదువుకోవాలని మందలించడంతో, ది:11.08.2025 ఉదయం కళాశాలకు వెళ్తున్నట్టు చెప్పి వెళ్ళినారు. కళాశాల ముగిసిన తర్వాత కూడా వారు ఇంటికి రాకపోవడంతో, బాలికల తల్లిదండ్రులు కళాశాలలో విచారించి, అదే రోజు సాయంత్రం వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే వేటపాలెం ఎస్ఐ పి. జనార్ధన్ కేసు నమోదు చేసి, విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్ పర్యవేక్షణలో, చీరాల రూరల్ సీఐ పి.శేషగిరి రావు నేతృత్వంలో ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. బాపట్ల జిల్లా ఐటీ కోర్ టీం సాంకేతిక సహకారంతో, సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తూ మైనర్ బాలికల ఆచూకీ కోసం గాలించారు. సాంకేతిక సమాచారం ఆధారంగా, గుంటూరు రైల్వే స్టేషన్ పరిసరాల్లో బాలికలు ఉన్నట్టు గుర్తించిన వేటపాలెం ఎస్ఐ వెంటనే అక్కడికి చేరుకుని, వారిని సురక్షితంగా వేటపాలెం తీసుకొచ్చారు. బాలికలు అదృశ్యమైన 24 గంటల లోపు వారి ఆచూకీను కనుగొని, తల్లిదండ్రులకు అప్పగించారు. విచారణలో బాలికలు చదువుపై శ్రద్ధ లేకపోవడంతో తల్లిదండ్రులు మందలించడంతో అలిగి ఇంటి నుండి వెళ్లిపోయినట్టు వెల్లడించారు. ఇద్దరికి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. బాలికలను 24 గంటలలోపు క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించడంలో కీలకంగా వ్యవహరించిన చీరాల డీఎస్పీ మోయిన్, చీరాల రూరల్ సీఐ శేషగిరి రావు, వేటపాలెం ఎస్ఐ జనార్దన్, ఇంకొల్లు ఎస్ఐ సురేష్, ఐటి కోర్ బృందాన్ని మరియు ప్రత్యేక బృందాల సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ అభినందించారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులివ్వండి.

### ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలతో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సమావేశం





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 13**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు బుధవారం గుంటూరులోని ఎంపీ కార్యాలయంలో నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలను కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎంపీని కోరారు. పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలను, ఎమ్మెల్యే అరవింద బాబు సమస్యలను విన్నవించారు. కేంద్రీయ విద్యాలయం, జేఎన్టీయూ కళాశాల నిర్మాణంతో పాటు మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ అభ్యర్థనలకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు సానుకూలంగా స్పందిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి నిధులు మంజూరు చేయించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కపిలవయి విజయ్ కుమార్, అత్తలూరు సుబ్బరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ల-విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 13**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి కావడంతో పాటు సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు పరిచిన సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం నియోజక వర్గంలోని రైతుల-ట్రాక్టర్ల విజయోత్సవ ర్యాలీని నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం గం 9:30లకు ప్రారంభమయ్యే ర్యాలీ భట్టిప్రోలు, కొల్లూరు, చుండూరు, అమృతలూరు, వేమూరు మండలాల లోని గ్రామాల నుంచి గం 10:30 లకు వేమూరు చేరుకుంటుందని,11 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమానికి,మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు, ప్రియతమ నాయకులు నక్కా ఆనందబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగిస్తారని ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకటేశ్వరరావు కోరారు.

# పారిశుద్ధ్య కార్యక్రమలపై సమీక్షా సమావేశం పాల్గొన్న ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద బాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 13**

నరసరావుపేట పట్టణంలో మున్సిపల్ గెస్ట్ హౌస్ నందు బుధవారం నాడు అధికారులతో ఏర్పాటు చేసిన పారిశుద్ధ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిధిగా నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావుపేట పట్టణంలో పారిశుద్ధ్య పనులు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి రోజు పారిశుద్ధ్య కార్మికులు విధులలో పాల్గొనాలని వార్డు శానిటరీ సెక్రటరీలు బాధ్యతలు తీసుకోవాలని కోరారు. భారీ వర్షాల కారణంగా కాలువల్లో నీరు ఇళ్లల్లోకి చేరకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు కాలువలను శుభ్రం చేయాలని అధికారుల కు తెలియజేశారు. ప్రజలకు పరిసరాలను శుభ్రంగా ఉంచలని కోరారు. ఫ్లైఓవర్లు, బ్రిడ్జిల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, అమలుకు కృషి చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో స్టార్ వన్ ర్యాంక్ సాధించిన నరసరావుపేటను దేశంలోనే అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం అని అన్నారు. భారీ వర్షాల సమస్యలతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేసి పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాము అని పిలుపునిచ్చారు. ఈ అకాల వర్షాలకు ఏదయినా లోతట్టు ప్రాంతాలకు సమస్యలు వస్తే అత్యవసర సహాయ నంబర్లు (112, 1070, 1800-425-0101) వినియోగించడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలి చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ కమిషనర్ జస్వంత్ రావు, టీడీపీ సీనియర్ నాయకులు కపిలవాయి విజయ్ కుమార్, వాసిరెడ్డి రవీంద్ర, కొట్టా కిరణ్ కుమార్, ఇంజనీరింగ్ %ఇ% శానిటేషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిలకలూరిపేటలో ప్రముఖులకు సత్కారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

*కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు*




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 13:**

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చిలకలూరిపేట పట్టణంలోని ప్రముఖులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయం మేరకు ఈ సత్కార కార్యక్రమాన్ని ఆగస్టు 14వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నారు. చిలకలూరిపేట ప్రాంతాభివృద్ధికి కృషి చేసిన, వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులను ఈ సందర్భంగా గౌరవించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సేవా తత్పరులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, విద్యాదాతలు, ఉచిత వైద్య సహాయకులు, ప్రజా సేవకులు, కళాకారులు, కళాపోషకులు, రచయితలు, జర్నలిస్టులను సన్మానించనున్నారు. వీరందరూ ఈ ప్రాంతం గర్వపడేలా తమ సేవలు అందించారని చైర్మన్ షేక్ రఫాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పుర ప్రముఖులు, ప్రజా నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

## గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించండి

### - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 13**


గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు తగిన నిధుల మంజూరుపై మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ పొంగూరు నారాయణతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, మొహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి పశ్చిమ నియోజకవర్గ ప్రజలను వేధిస్తున్న ముఖ్య సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో వీధి కుక్కల నియంత్రణ, ఖాళీ స్థలాల శుభ్రపరిచే చర్యలు, కాలువల శుభ్రత, మౌళిక వసతుల మెరుగుదల, డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయి. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం మా ప్రధాన లక్ష్యం. వీధి కుక్కల సమస్య, పారిశుద్ధ్య లోపాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని మంత్రిని కోరాను. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు నేను నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు. మంత్రి పొంగూరు నారాయణ ఈ సమస్యలను సానుకూలంగా పరిగణించి, త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.



# ఆటోనగర్ లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయండి.ఎమ్మెల్యే నసీర్

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.13**

గుంటూరు జిల్లాలో ప్రజలు, ఉద్యోగుల సమస్యలు, అభివృద్ధి వంటి అంశాలపై పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణను గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ బుధవారం వెలగపూడి సచివాలయంలో కలిశారు. గుంటూరు నగరంలో సమగ్ర అభివృద్ధి దిశగా పనులు చేపట్టామని, దీనికి మరింత సహకారం అందించాలని మంత్రిని కోరారు. జిల్లాలోని సచివాలయాల్లో ఇంటర్నెట్ సదుపాయం లేక ప్రజలు, ఉద్యోగస్తులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలకు సర్వీసులు అందించేందుకు అడ్డంకిగా ఉందని వివరించారు. దీంతోపాటు కొన్ని సచివాలయాల్లో కంప్యూటర్లు, ప్రింటర్లు సైతం దెబ్బతిన్నాయని, వాటిని మరమ్మతులు చేయించాలని కోరారు. మున్సిపాలిటీలో టీపీఎస్, ఏఈ, శానిటరీ ఇన్స్ పెక్టర్ వంటి సూపర్ వైజరీ పోస్టుల ఖాళీగా ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు అందిస్తోన్న సేవలతోపాటు ఈ పోస్టుల భర్తీ ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని వివరించారు. గుంటూరు నగరంలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని, కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని విన్నవించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్ల ద్వారా ప్రభుత్వాన్ని మంచి పేరు వచ్చిందని తెలిపారు. గుంటూరు నగరంలోని ఆటోనగర్ లో ఎక్కువ మంది నిరుపేద కార్మికులు ఉంటారని, ఇక్కడ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ



సమస్యలను సావధానంగా ఆలకించిన మంత్రి నారాయణ త్వరలోనే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

# కృష్ణా నది వరద విపత్తును సమర్ధంగా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 13:**



పర్యావరణ విపత్తుల నిర్వహణపై హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, సిసిఎల్ఏ కమిషనర్ జయలక్ష్మి బుధవారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. కృష్ణానదిలోకి వరద నీరు చేరుతుందని, ప్రకాశం బ్యారేజ్ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తుందని, భారీ వర్షాలు హెచ్చరిక నేపథ్యంలో నది పరివాహక ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణ నష్టం జరగరాదని, పశు మరణాలు లేకుండా కలెక్టర్లు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి హెచ్చరికలు చేయాలన్నారు. పునరావాస కేంద్రాలు గుర్తించి ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. భారీ వర్షాల సమాచారంతో సముద్రంలోకి మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశామని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. జిల్లాలో పరిస్థితిపై రాష్ట్ర హోం శాఖ మంత్రికి వివరించారు. అనంతరం జిల్లా అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. సముద్రంలోకి మత్స్యకారులను వేటకు వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించామున్నారు. వరద విపత్తును ఎదుర్కోవడానికి నెల రోజుల నుంచి సమావేశాలతో సూక్ష్మ ప్రణాళిక రూపొందించి, అన్ని చర్యలకు సిద్ధంగా ఉన్నామన్నారు. గతేడాది అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తుగా అధికారులకు అవగాహన, శిక్షణలను ఇచ్చామన్నారు. మంగళవారం నాటికి బాపట్ల జిల్లాలో 80 మిల్లీమీటర్ల వర్షపాతం (అనగా 8 సెంటీమీటర్లు) నమోదయిందని, వర్షాలతో 50 వేల ఎకరాలు నీట మునిగాయన్నారు. బుధవారం రాత్రికి నాలుగు లక్షల క్యూసెక్కుల వరదనీరు కృష్ణానది నుంచి సముద్రంలోకి చేరుతుందన్నారు. అంతకుమించితే కొల్లూరు మండలంలోని మూడు గ్రామాలకు సంబంధాలు తెగిపోతాయన్నారు. రహదారులు నీట మునుగుతాయన్నారు. ఆ మూడు గ్రామాలలో 6వేల మంది జనాభా ఉండగా, అందులో 750 మంది వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలిపారు. వారిని తరలించడానికి వాహనాలు, బోట్లు సిద్ధం చేశామన్నారు. కృష్ణానది లంక గ్రామాల ప్రజలను యుద్ధ ప్రాతిపదికన బయటకు తరలించేందుకు ప్రణాళికతో సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. 21వ తేదీ నాటికి 7 లక్షల క్యూసెక్కులకు మించి వరద నీరు వస్తుందని రివర్ కన్సర్వేటర్ నుంచి అంచనాలు వేసినట్లు తెలిపారు. ఆ ప్రకారమే వరద వస్తే 13 నివాస ప్రాంతాలు, 30 వేల జనాభా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కనీసం 11 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించాల్సి ఉంటుందన్నారు. ఇందుకొరకు రేపల్లె ప్రాంతంలో వాహనాలు, బోట్లు సిద్ధంగా ఉంచామన్నారు. సహాయక చర్యలకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచామన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, వైద్య సదుపాయాలు, తదితరమైనవి ఏర్పాట్లు చేయడానికి ప్రణాళిక రూపొందించామన్నారు. ఒక సచివాలయం పరిధిలో 25 మంది ఉద్యోగులను, ఇద్దరు మండల స్థాయి అధికారులను అక్కడ విధులలో ఉంచేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. ప్రస్తుతం ఎస్ డి ఆర్ఎఫ్ బృందాలను కొల్లూరులో ఉంచడానికి చర్యలు తీసుకున్నామని మంత్రికి వివరించారు. ఏర్పాట్ల కొరకు ముందస్తుగా కొంత నిధులు అవసరమని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## (సి డి ఎం ఎ) డైరెక్టర్ ను కలిసి విన్నవించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట మునిసిపాలిటీ అభివృద్ధికి సహకరించండి**



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 13**

నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు బుధవారం ఆంధ్రప్రదేశ్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ (సి డి ఎం ఎ) డైరెక్టర్ మురళీకృష్ణను తాడేపల్లి ఆఫీస్ కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా నరసరావుపేట మునిసిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధుల కేటాయింపు కోరుతూ చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు నరసరావుపేట మునిసిపాలిటీలో అవసరమైన పలు అభివృద్ధి పనులపై వివరణాత్మకంగా చర్చించారు. ముఖ్యంగా, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రోడ్ల విస్తరణ, పారిశుద్ధ్యం, నీటి సరఫరా మెరుగుదల, మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరారు. ఈ ప్రాజెక్టులు పట్టణ ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడంతో పాటు నరసరావుపేటను ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన డైరెక్టర్‌కు వివరించారు. డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ, నరసరావుపేట మునిసిపాలిటీలో ప్రజలకు అత్యవసరమైన మౌలిక సౌకర్యాలను అందించడం మా ప్రభుత్వ ప్రాధాన్యత. కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటి ప్రాజెక్టులు సామాజిక కార్యక్రమాలకు వేదికగా ఉపయోగపడతాయి. ఈ పనులకు తగిన నిధులు కేటాయించడం ద్వారా పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయవచ్చు అని పేర్కొన్నారు. నరసరావుపేట ప్రజల అవసరాలను సమర్థవంతంగా నెరవేర్చేందుకు (సి డి ఎం ఎ) సహకారం కీలకమని అభిప్రాయపడ్డారు. (సి డి ఎం ఎ) డైరెక్టర్ మురళీకృష్ణ ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని, నిధుల కేటాయింపు కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకులు కపిలవాయి విజయ్ కుమార్, అత్తులూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఏ సమస్య వచ్చినా 24 గంటలు పనిచేసే వ్యవస్థ సిద్ధం**

**ఏ సమస్య వచ్చిన ప్రజలు 08647253994 కు ఫోన్ చేయాలి**

**మున్సిపల్ కమిషనర్ పి .శ్రీహరిబాబు**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 13**

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని మున్సిపల్ కమిషనర్ పి .శ్రీహరిబాబు హెచ్చరించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పట్టణ పరిధిలో భారీ వర్షాల కారణంగా తలత్తే అన్ని రకాల పరిస్థితులను తట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజలు పాత ఇళ్లల్లో ఉండరాదని సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల నేపద్యంలో మున్సిపల్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. వర్షాలకు ముందుగానే పట్టణంలోని పెద్ద కాలువల్లో పూడికలు తీయించామని.. తద్వారా మురుగునీరు సక్రమంగా పారేలా ఏర్పాటు చేశామని వెల్లడించారు. వర్షాల కారణంగా తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉందని ప్రజలు తాగే నీతిని కాచి వడపోసి తాగాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేయడానికి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఎటువంటి సమస్య వాటిల్లో సంబంధిత నెంబర్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. భారీ వర్షాలు, కూలిన మొదటి ప్రాంతాలు జలమయమైన మరే ఇతర సమస్యలకు ఈ కింద సూచించిన నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. తమ సమస్యలను 08647253994 నెంబర్కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు.

## ఐలవరం విద్యార్థులు జాతీయ జెండాతో ర్యాలీ

**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు, 13:**

భట్టిప్రోలు మండలం ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం భారీ జాతీయ జెండాతో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి - జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 13**

ఆగస్టు 15న నిర్వహించబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో అవసరమైన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, పోలీసు పరేడ్ గ్రౌండ్ ను సందర్శించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించి, ఆయా శాఖల అధికారులు నిర్వర్తించవలసిన విధులను వారికి వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. పోలీసు గౌరవ వందనం, కవాతు, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు, ప్రజా ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాట్లు, ఆహ్వానం, అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి వివరాలను సిద్ధం చేయాలన్నారు. ఉద్యోగులకు అందించే ప్రశంస పత్రాల విషయంలో కాలయాపన కాకుండా ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అభివృద్ధిని ప్రతిబింబించేలా, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలతో శకటాలు, స్టాళ్ల ప్రదర్శన ఉండాలన్నారు. అదేవిధంగా జిల్లా సాధించిన ప్రగతిని వివరించేలా కూడా స్టాల్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. దేశభక్తిని చాటే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వర్షాలు పడుతున్నందున కార్యక్రమానికి ఎలాంటి అవరోధం కలగకుండా రెయిన్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని, కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్నాక్స్, తాగునీరు అందించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమన్వయం చేసుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జాన్సన్, డ్వామా, డి ఆర్ డి ఏ పీడీలు జోసెఫ్ కుమార్, నారాయణ, డీఈవో కిరణ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి రవి కుమార్, డిడి మైన్స్ రాజశేఖర్, జిల్లా ఉద్యాన శాఖాధికారి గోపీచంద్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుంటూరు నగరంలో కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఏవిధమైన సమస్యలు రాకుండా చూడాలి

*మేయర్ కోవెలమూడి రవీంద్ర.*



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.13**

బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, జిఎంసి విభాగాధిపతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రజలు ఇబ్బందులు పడకుండా వార్డ్ ల వారీగా అధికారులను సమన్వయం చేసుకోవాలని కార్పొరేటర్లకు తెలిపారు. ప్రధానంగా శివారు ప్రాంతాల్లో నీరు అధికంగా నిలిచే ప్రాంతాల్లో నీటిని తొలగించడం చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం శంకర్ విలాస్ వంతెన రాకపోకలు నిలిచినందున ప్రధాన ప్రత్యామ్నాయ మార్గమైన కంకర ఆర్యూబి దగ్గర నీరు నిలవకుండా అదనపు మోటార్లను, సిబ్బందికి కేటాయించాలన్నారు. అలాగే హర ఘర్ తిరంగా కార్యక్రమాల్లో భాగంగా గురువారం జరిగే జాతీయ జెండా ప్రదర్శన విజయవంతంకు కార్పొరేటర్లు కూడా భాధ్యత తీసుకోవాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ వాతవరణ శాఖ సూచనల మేరకు మరో 2 రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నగరపాలక సంస్థ పరిధిలో విభాగాధిపతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు కార్పోరేటర్ల సహకారంతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, ఆహారం అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే 24 గంటలు పని చేసేలా జిఎంసి కాల్ సెంటర్ (08632345103)ని సిద్దం చేశామని, ప్రజలు తమకు వర్షాల వలన ఎదురయ్యే సమస్యలపై కాల్ చేయవచ్చున్నారు. త్రాగునీటి సరఫరా, నీరు నిలిచే ప్రాంతాలో బెయిల్ అవుట్ చేయడానికి, రోడ్ల మీద విరిగిన చెట్లను తొలగించడానికి ఇంజినీరింగ్ అధికారులు, పాత భవనాల్లో ఉండేవారిని సురక్షిత ప్రాంతాలకు పంపడం, ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్ ని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. కల్వర్ట్ ల దగ్గర వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ వర్షం నీరు సక్రమంగా పారుదల జరిగేలా ప్రజారోగ్య అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గురువారం జరిగే 10 కిలోమీటర్ల జాతీయ జెండా ప్రదర్శనకు విధులు కేటాయించబడిన అధికారులు స్థానిక కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, విద్యా సంస్థల ప్రతినిధులతో సమన్వయం చేసుకొని, కార్యక్రమ విజయవంతంకు అంకిత భావంతో కృషి చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## వ్యవస్థల్ని డిస్ట్రాయ్ చేసిన జగన్... డెమోక్రసీ గురించి మాట్లాడటం సిగ్గుచేటు

**పులివెందుల, ఒంటిమిట్ట ఓటర్లు తన ప్రలోభాలకు లొంగలేదన్న అక్కసుతోనే జగన్ ప్రభుత్వంపై అభాండాలు వేస్తున్నాడు : ప్రత్తిపాటి**

**ఉప ఎన్నికల్లో కడప ప్రజలు చూపిన చైతన్యాన్ని ఏపీ ఓటర్లు కొనసాగిస్తే 2029 ఎన్నికల్లో రాష్ట్ర రాజకీయాల నుంచి జగన్. వైసీపీ తుడిచిపెట్టుకుపోతాయి. : ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 13:**



జడ్పీటీసీ ఉప ఎన్నికల నిర్వహణపై జగన్ వ్యాఖ్యలు ఆడలేక మద్దెల ఓడు అన్నట్టు ఉన్నాయి. తన హాయాంలో జరిగిన ప్రతి ఎన్నికపై ఒకసారి ఆత్మపరిశీలన చేసుకున్నాక జగన్ నేడు తన ఇలాఖాలో జరిగిన ఎన్నికలపై నోరువిప్పితే బాగుంటుంది. కుప్పం ఉపఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయనీయకుండా జగన్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సాగించిన దాష్టీకాన్ని ప్రజలు మరిచిపోలేదు. ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలను డిస్ట్రాయ్ చేసిన వ్యక్తి...నేడు డెమోక్రసీ గురించి మాట్లాడటం సిగ్గుచేటు. సాధారణ ఉపఎన్నికలను కూడా డబ్బుమయం చేసి, తను నమ్ముకున్న గూండాగిరీ, రౌడీయిజంతో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి లబ్ధి పొందాలనుకున్న తన కుట్ర రాజకీయం అమలుకాలేదన్న అక్కసు జగన్ నరనరాల్లో కనిపించింది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో ఓటమి ఖాయమని గ్రహించే జగన్ సమర్థవంతంగా, పారదర్శకంగ పనిచేసిన వ్యవస్థలపై దుమ్మెత్తిపోశాడు. దాదాపు 40 ఏళ్లుగా తన తండ్రి హాయాంనుంచే పులివెందులలో ఓటర్లు తమ వేలిపై సిరాచుక్క వేయించుకోవడం మరిచిపోయారు. తాజా ఉపఎన్నికల్లో అలాంటి దుష్ట సంప్రదాయానికి చరమగీతం పాడిన కూటమిప్రభుత్వం ప్రజాస్వామ్యానికి అసలైన నిర్వచనం చెప్పింది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో ఓటు వేసిన ప్రతి ఓటరు సగర్వంగా..సంతోషంగా తన ప్రాథమికహక్కును వినియోగించుకునేలా గట్టి భద్రతతో పోలింగ్ చేపట్టిన పోలీస్ శాఖ పనితీరు జగన్ కు నచ్చకపోవడం పెద్ద విశేషమేమీ కాదు. తన పాలనలో పోలీసింగ్ అర్థమే మార్చేసి వైసీపీ నేతల ఫాలోయింగ్ గా మార్చిన జగన్ ...ఐపీఎస్ ను వైసీపీకి ఎస్ చెప్పేలా పనిచేయించిన జగన్ కు నిఖార్సైన ఖాకీ డ్యూటీ జీర్ణించుకోవడానికి కాస్త సమయం పడుతుంది. ఎంపీ అవినాశ్ రెడ్డి.. తన మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి, సతీశ్ రెడ్డి సహా, ఇతర వైసీపీనేతలు విజయం కోసం తొక్కాల్సిన అడ్డదారులన్నీ తొక్కారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కల్తీమద్యం అమ్మకాలతో సంపాదించిన విషపు సొమ్ముతో ఓట్లు కొనుగోలు చేసినట్టే.. తాజా ఉపఎన్నికల్లోనూ సామ, దాన, బేధ, దండోపాయాలన్నీ ప్రయోగించారు. ఓటుకు రూ.5వేల నుంచి రూ.10వేలు ఇవ్వడం.. ముక్కుపుడకలు, చీరల పంపిణీ సహా చేయాల్సిన ఛండాలమంతా చేసి, చివరకు ప్రజలు తమదారికి రాకపోయేసరికి ప్రభుత్వంపై, వ్యవస్థలపై అపనిందలు వేస్తున్నారు. ఏది ఏమైనా జగన్ అప్రజాస్వామిక, అరాచక విధానాలతో విసిగిపోయిన పులివెందుల ఓటర్లు నేడు స్వేచ్ఛగా, పూర్తి స్పృహతో తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కూటమిప్రభుత్వ నిష్పక్షపాత విధానాల వల్లే సాధ్యమైంది. నేటి ఉపఎన్నికల్లో చూపిన చైతన్యాన్నే, ఏపీ ఓటర్లు 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ చూపితే, జగన్.%లల% వైసీపీ పూర్తిగా రాష్ట్ర రాజకీయాల నుంచి తుడిచిపెట్టుకుపోవడం ఖాయం. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒకప్రకటనలో స్పష్టంచేశారు.

# రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

### వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 13**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కే బాలాజీ నాయక్ చెప్పారు. బుధవారం నాడు మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో ఆత్మ సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వర్షాదారిత పంటల సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు తాము సాగు చేస్తున్న పంటల పట్ల అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగపరచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం సాగుచేసిన పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి అర్థమయ్యే రీతిలో వివరించారు. మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రైతులు తాము సాగుచేసిన పంటలను తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. అందువల్ల ప్రభుత్వపరంగా రైతులకు ఆర్థిక సాయం అందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన శాఖ అధికారి ధనలక్ష్మి, పాండురంగారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు భాష, పశు సంవర్ధక సహాయకులు, ఆత్మ బిటిఎమ్ నాగభూషణం తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వాతావరణం అనుకూలించేనా??

*బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని ప్రభావంతో కురుస్తున్న వర్షాలు.*

*మరో నాలుగు రోజులు పాటు వర్షాలు కురుస్తాయని ప్రకటిస్తున్న వాతావరణ శాఖ.*

*స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై తలెత్తున సందేహాలు?*

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 13**



ఈ ఏడాది ఆగస్టు 15 తేదీన నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వాతావరణం అనుకూలించేనా? అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. కొమరోలు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ,జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంగా విద్యాసంస్థలలో ప్రభుత్వ కార్యాలయంలో త్రివర్ణ పతాకా లను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే ఈ ఏడాది ఆగస్టు 15 తేదీన నిర్వహించ నున్న భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు వరుణదేవుడు అడ్డంకిగా మారవచ్చనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని ప్రభావంతో గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఇలాగే మరో నాలుగు రోజులు పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కూడా కురవచ్చని వాతావరణ శాఖ అధికారులు ప్రకటిస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి నుంచి చిరుజల్లులు కురుస్తున్నాయి. ఇక ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కూడా జల్లులు కురిసాయి. ఆకాశం మేఘాలతో నిండి ఉంటూ వాతావరణం పూర్తిగా చల్లగా ఉంటున్నది. దీనితో ఏ సమయంలో వర్షం కురుస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వర్షం అవరోధం కలిగిస్తుందేమోనని పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వాతావరణం అనుకూలించి భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలు కొమరోలు మండలంలో ఘనంగా, ఆనందోత్సవాలతో సాగాలని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు తదితరులు కోరుతున్నారు.

## బ్రెయిన్ ట్యూమర్ తో మరణించిన రాచర్ల వాసికి నివాళులు అర్పించిన ముత్తుముల సోదరుడు



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 13**

రాచర్ల పట్టణం 5వ వార్డ్ , గ్రంధాలయంవీధి నందు నివాసం ఉంటున్న రేగడి నాగేశ్వరరావు కుమారుడు నవీన్ రెడ్డి(17) సం" బ్రెయిన్ ట్యూమర్ వల్ల మరణించాడు , విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది అని భరోసాను ఇచ్చారు. వీరితో పాటుగా గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్, రాచర్ల మండలపార్టీ అధ్యక్షుడు కటిక యోగనంద్ , రాచర్ల సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి,అంబవరం శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్ అయి సురక్షితంగా తిరిగి వచ్చిన బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 13**

రాచర్ల మండలం అనుమలవీడు గ్రామంలో చిన్నారి అంజలి కిడ్నాప్ కథ సుఖాంతమైంది. గుర్తుతెలియని వ్యక్తులు బాలికను ఎత్తుకు వెళ్లి పెద్దారవీడు సమీపంలో విడిచిపెట్టి వెళ్లిపోయారు. తర్వాత పోలీసులు కుటుంబ సభ్యుల వద్దకు చిన్నారిని సురక్షితంగా చేర్చారు. విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి చిన్నారి కుటుంబ సభ్యులను చిన్నారిని బుధవారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. బాలికను దగ్గర తీసుకొని జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. బాలిక తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. కిడ్నాపర్లను కనిపెట్టేందుకు ఇప్పటికే పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఇకమీద భయపడవలసిన అవసరం లేదని చిన్నారి తల్లిదండ్రులైనటువంటి పాపయ్యకు రాజేశ్వరికి ధైర్యం చెప్పారు.